IG



IG



# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 2. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 3. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 4. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 5. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 6. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 7. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 8. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 9. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 10. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 11. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 12. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 13. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 14. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 15. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 16. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 17. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 18. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 19. | కథావాహిని - 2006 | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 20. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 21. | ఔనా...! *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 22. | చంద్ర కార్టూన్లు | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 23. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 24. | ఐసిసియు *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 25. | వీరవిక్రమార్కము (అను) బొమ్మలు చెప్పిన కథలు | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 80-00 | రు.70-00 |
| 26. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 27. | కథావాహిని - 2008 | 24 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 28. | అందేవ్ కథలు | అందే గోపాలకృష్ణమూర్తి | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 29. | కథావాహిని - 2009 | 36 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 30. | మా కుటుంబం *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 31. | కోతి రాతలు *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 32. | కథావాహిని - 2010 | 28 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 33. | అగ్నిమాల *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | | రు. 60-00 | రు. 50-00 |
| 34. | మృత్యులోయ *(పిల్లల రంగుల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 35. | ది ఎపిడమిక్ - హెచ్‌వైడి వైరస్ *(నవల)* | డా. చిత్తర్వు మధు | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 36. | తెలుగు కవుల అపరాధాలు | ఇంద్రగంటి శ్రీకాంతశర్మ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 37. | ఒకే ఒక్క మిథునం *(1/4 డెమిసైజు)(10 కాపీలు)* | శ్రీరమణ | . . . | రు. 600-00 | రు. 500-00 |
| 38. | కపాల దుర్గం *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 30. | కథావాహిని - 2012 | 22 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 40. | కుజుడి కోసం *(నాలుగో సహస్రాబ్ది నవల)* | డా. చిత్తర్వు మధు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 41. | అగ్రహారం కథలు | వేదుల సుభద్ర | . . . | రు. 200-00 | రు. 180-00 |
| 42. | మన ప్రాచీన చరిత్ర - ఒక కొత్త చూపు | కవన శర్మ | . . . | రు. 70-00 | రు. 60-00 |
| 43. | హంతకత్రయం *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 44. | రామకాండం *(1/4 డెమి సైజు)* | కవన శర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 45. | అజ్ఞాత శత్రువు *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 46. | తోడు *(మూడు నవలలు)* | అక్కినపల్లి సుబ్బారావు | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 47. | కథావాహిని - 2013 | 23 మంది రచయితలు | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 48. | శత్రుదేవోభవ | వసుంధర | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 48. | బీనాదేవీయం | బీనాదేవి | . . . | రు. 180-00 | రు. 160-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. TALPA SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్ముకు తోడు రిజిష్టర్డు పోస్టు ఖర్చు నిమిత్తం రూ.17/- అదనంగా జతచేసి ఎమ్.ఓ/మల్టిసిటీ చెక్/ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి కోరిన పుస్తకాలను రిజిష్టర్డు పోస్టులో పంపగలము. **V.P.P.** పద్ధతి లేదు.

DD to be drawn in favour of '**VAHINI BOOKS**' payable at 'HYDERABAD'

వాహిని బుక్స్

సంపుటి : 13
సంచిక : 7
అక్టోబరు : 2013

251

పేజీలు : 100
వెల : ` 25/-

# రచన ఇంటింటిపత్రిక

ముఖచిత్రం : బృందావన విహారి :: చిత్రకారుడు : ఆర్టిస్ట్

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు"; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*

సంపాదకీయం..... 5

ప్రత్యేక రచన
'రచన' - కరుణాకర్ 35

## కథలు

కొండంత తిమిరం – గోరంత దీపం
– ఎ.జి. కృష్ణమూర్తి 12
ఆహ్లాదకర కథల పోటీలో... బహుమతి పొందిన కథ...
మలిసంధ్యలో విరిసిన మల్లెలు
– కాకాని చక్రపాణి 25
ఆనగనగా ఒక మంచి కథ...
నేను తప్పు చేశానా? – కరుణాకర్ 36
శీర్షిక – కరుణాకర్ 40
కథాపీఠం కథ ...
బంగారు పట్టీలు – ఎన్. జగదీశ్వరి 48
కథాపీఠం కథ ...
కోదండం – కర్లపాలెం హనుమంతరావు 66
అదృష్టం – పి.యస్. నారాయణ 75
ఆహ్లాదకర కథల పోటీలో... బహుమతి పొందిన కథ...
జోహారు శిఖిపించ మౌళీ!
– వసుంధర 80

## సీరియల్ రచనలు

సరిగంగ స్నానాలు
– భాగవతుల రామారావు 78
ఆకాశవాణిలో నా అనుభవాలు
– డి. వెంకట్రామయ్య 88
అమెరి'కాకమ్మ'కబుర్లు
– వంగూరి చిట్టెన్ రాజు 93

## శీర్షికలు

ఉత్తర రచన 6
పజిలింగ్ పజిల్ – 251
నిర్వహణ : సుధామ 8
అమృతవర్షిణి – డా॥ కె.వి.రమణ 11
కిరణ్‌ప్రభ కవిత – కరుణాకర్ చిత్రం 39
సాహితీ వైద్యం – వసుంధర 53

## అక్కడక్కడక్కడా

చూడ్రా కార్టూన్లు

**వచ్చే సంచికలో ప్రత్యేక రచన**
**కరుణాకర్ గురించి చిన్ననాటి మిత్ర చిత్రకారుడు ఎ.వి.బి.యస్. ఆనంద్**

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika. All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్, హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

*సంపాదకుడు*
**వై.వి.యన్.ఆర్.యన్.తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***



(04-08-1954 :: 12-09-2013)

**251**

**ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# ఉత్తర రచన



If it has happened to u, it can't, it mustn't, it shouldn't.

If it's u, the world has gone berserk.

- Kasibhatla Venugopal (Kurnool:04-09-13)

మీ సంపాదకీయం చదువుతూంటే బాధేసింది. 'చిన్నప్పుడు గుండెల మీద ఎక్కించుకుని, కాళ్లతో తన్నుతూ, ఉచ్చులు పోస్తే ఆనందించావుగా! ఇప్పుడేదుస్తావెందుకు?' అని వాళ్లు అడుగుతున్నట్టుంది. ఈనాటి ఈ తరానికి ఇటువంటి సంస్కారం ఎలా అబ్బిందో అంతుపట్టడం లేదు. ఇటువంటి సంఘటనలెన్నిటినో ఈ మధ్య వింటు న్నాము. చూస్తున్నాము. చదుకోనంత కాలం 'కాకరకాయ' అన్న వాడు, చదువుకుని 'కీకరకాయ' అంటున్నాడు.

సరే! భావుకత విషయం ప్రక్కన పెడితే, చట్టరీత్యా జాగ్రత్త పడి, వీళ్లకి మొండిచెయ్యి చూపిస్తే కాని నేలమీద అడుగు మోపరు వీళ్లు. అదే తగిన శాస్తి!

డబ్బుతో అన్నిటినీ కొనుక్కోలేమన్న పచ్చి నిజాన్ని స్వానుభవం మీద కాని నమ్మలేరు కొందరు. ఆ రోజులూ వస్తాయి. అప్పుడేడిస్తే, చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టే!

– పాలెపు బుచ్చిరాజు *(14–09–2013 : వడోదరా)*

శ్రీ శర్మగారు

మీ కథ 'ఆంతరంగికులు' చాలా బాగుంది. చెయ్యి తిరిగిన మీ లాంటి వారే సూక్ష్మంలో మోక్షం చూపించగలరు. కొంచెం ఏబ్‌స్ట్రాక్ట్‌గా వివిన మూర్తి గారి 'ద్వైతం'లో కూడా అదే విషయం ప్రస్తావింపబడటం యాదృచ్ఛికం.

మూర్తి పాత్ర పెళ్లికి రాకుండా గ్రీటింగ్స్ పంపించటం కథ నాటకీయ ఎత్తుగడకి మీరు వాడుకుని ఉండవచ్చునేమో కాని వాస్తవంలో మూర్తి, ప్రసాద్‌లే పెళ్లికి ముందుగా వచ్చి హడావుడి చేసే పెద్దమనుష్యులు, అతిథులు. రామారావు పేరు అలనాటి అసమర్థుడిని తృటి కాలం గుర్తుచేసింది.

మంచి కథకి ధన్యవాదములు.

– ఎ. రామ కల్యాణ్ *(తిరుచిరాపల్లి)*

శ్రీ శాయిగారికి

నమస్తే!

సెప్టెంబర్ సంచికలో నా కథకి కరుణాకర్‌గారు వేసిన బొమ్మ అద్భుతంగా ఉన్నదనీ, ముఖ్యంగా 'శాంతి' కళ్లల్లో భావాలు చక్కగా అమిరాయనీ 'రచన' ద్వారా వారికి రాద్దామనుకున్నాను. ఇప్పుడే వసుంధరగారి అక్షరజాలం ద్వారా ఇంక వారికి ఈ విషయాన్ని తెల్పలేనని తెలుసుకున్నాను. వారి కుటుంబానికి నా సంతాపాన్ని తెలియజెయ్యవలసినదిగా కోరుతున్నాను.

– తాడికొండ కె. శివకుమార శర్మ (అమెరికా : *14–9–2013)*

సెప్టెంబరు సంచిక – 30వ పేజీలోని చంద్ర కార్టూన్

**నెల నెలా రెండు కథలకు, చెరో అర్ధ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!**

*శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. 'గుడి' (నవల), 'నాకు నేను రాసుకున్న ప్రేమలేఖ' (విలక్షణ రచన), కవిగానే కన్నుమూస్తా (కవితలు) – నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. 'గుడి' నవల ఆధారంగా మంచి అభిరుచితో 'దేవస్థానం' చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. దాన్ని చూసిన ఓ మిత్రుడు 'సినిమా అంటూ తీస్తే ఇలాంటి సినిమానే తీయాలి' అన్నాడు. అదీ ఆ సినిమా స్థాయి!*

*ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్ధ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. సెప్టెంబరు, 2013 'రచన'లో ప్రచురింపబడిన* **– 'జీవితం అందంగా... ఆనందంగా...' : పెబ్బిలి హైమవతి : 'ద్వైతం' : వివిన మూర్తి -** *కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసిన చెక్కులను కథారచయితలకు పంపడం జరిగింది.*

– సంపాదకుడు




పొలిటికల్ కార్టూన్ ఎలా ఉండాలనేదానికి చక్కని ఉదాహరణ. మిగతా కార్టూనిస్టులు అనుసరించదగిన భావ చిత్రా చాతుర్యంతో సమకూడినది. ఇది 'రచనకే హైలైట్!

ఎలక్ట్రాన్ 'పట్టాలమీద పెళ్లి' కొత్త తరహాలో సాగింది. 'జిహ్వాకో రుచి, పుర్రెకో బుద్ధి' అన్న విధంగా పెళ్లికొడుకు విపరీతపు కోర్కెను తీర్చడంలో ఇతరులు తీసుకొన్న చతురత, మానసిక శ్రమ చమత్కారంగా ఉన్నాయి.

'పజిలింగ్ పజిల్' కొద్దిగా తికమక పెట్టినా పద రమ్యంగా సాగింది.

'సాహితీవైద్యం' వైవిధ్యభరితంగా ఉంది.

'బీనాదేవీయం' ముగింపుకొస్తుందేమోనని ఆనందం, విషాదం – రెండూ కలిగాయి. మోనాటినీలో కాస్త రిలీఫ్ ఆనందం అయితే, కథనంలో అక్కడక్కడా మెరిసే చమక్కులు, తళుక్కులు మిస్సవుతామన్న బాధ. బాధ్యత తెలిసిన భర్త పూలను మృదువుగా స్పృశించే భ్రమరంగా ఉంటే..... ఎంత ఇంపుగా సొంపుగా ఉంటుందో 'భ్రమరం' కథలో ఎజికె చక్కగా స్పృశించారు.

'కొత్త తంటా–కొత్తేమిటంటా' వంగూరి వండి వార్చిన చక్కని చిక్కని హాస్య కథానిక!

– డా॥ శివభూషణం (కర్నూలు)

శాయీ!

......మిత్రుడు 'కరుణాకర్'
మరణవార్త తెలిసి 'దిగ్భ్రాంతి'
చెందాను!!!

ఆయన లేని లోటు ...!
తెలుగు పత్రికా 'ప్రపంచం'
ఊహించటానికే
ఇబ్బందిగా వుంది_ ఆయనలాంటి
సౌమ్యున్ని ఇంకెన్నాళ్ళకనో!

(ఆస్టిన్ – అమెరికా :14–9–2013)

'రచన' ప్రారంభ సంచిక నుంచీ ప్రతీ సంచికలోనూ కరుణాకర్ కుంచె అవిశ్రాంతంగా కదలాడింది. ఇంకా ప్రచురణ కావాల్సిన కథాచిత్రాలున్నాయి కూడా! అంతేకాదు – 2004లో మిత్రుడు కిరణ్‌ప్రభ కవితా సంపుటికి 50 రేఖా చిత్రాలతో పాటుగా ముఖచిత్రం అందించారు. పుస్తకం అంతా తయారయి, 'వాహిని' తరపున 2005 జనవరిలో ప్రచురించాల్సి ఉండీ, చివరి క్షణంలో సుషిప్తిలో ఉంచేయాల్సి వచ్చింది. కారణం రచయిత అనుకున్న ముందుమాట అందక పోవడం! అది అందినప్పుడే ప్రచురిద్దామని ఉడుం పట్టు పట్టారు. ఆ పట్టిన పట్టును విడవడం ఇప్పటి దాకా ఆయనకు సాధ్యపడ లేదు మరి!

ఈ నెల 12న సాయంత్రం నుంచీ రాత్రంతా అజాతశత్రువైన కరుణాకర్ జ్ఞాపకాలతో కాలం గడుపుతున్నప్పుడు ఈ విషయం కూడా గుర్తొచ్చి ఆనందం కలిగింది.

*చిత్రం!*

*విషాదాక్రాంత మనస్కుడికి ఆనంద వీచికలు....!?!*

మరో నాలుగైదేళ్లపాటు పాఠకులకు కరుణాకర్ బొమ్మలను 'రచన' ద్వారా అందించే అవకాశం దొరకడం యాదృచ్ఛికం! పరమానందదాయకం!

"మీరంగీకరిస్తే మీ 'చిటారుకొమ్మ చిరునామా' కవితా సంపుటిలోని కవితలను కరుణాకర్‌గారి చిత్రాలతో నెల నెలా 'రచన'లో ప్రచురించాలనుకుంటున్నాను" అనడగంగానే, "అది నాకూ గౌరవంగా భావిస్తున్నాను" అంటూ కిరణ్‌ప్రభ అంగీకారం తెలియజేశారు. అందుకు ఆయనకి కృతజ్ఞతలు!

22న ప్రెస్ క్లబ్‌లో కరుణాకర్ అభిమానులు, పరిచయస్తులు కుటుంబ సభ్యులతో కూడి తమ తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. మన మధ్య లేకుండా పోయిన మనిషి గురించి మంచిగా నాలుగు మాటలు చెప్పడం ఆనవాయితీ! కానయితే ఆ రోజందరూ ఆనవాయితీగా కాకుండా మనసారా, హృదయపూర్వకంగా మంచిగా నాలుగు మాటలు మాట్లాడడం కరుణాకర్ వ్యక్తిత్వానికి నిలువెత్తు దర్పణం!

కలిసినప్పుడల్లా ఇద్దరం రెండు మూడు సిగరెట్లు కాలుస్తూ కబుర్లు చెప్పుకోవడం మా అలవాటు – వ్యసనం!

రెండేళ్ల క్రితం ఆయన పెద్దమ్మాయి ఆధునిక వివాహం సందర్భంగా ఆ కుటుంబాన్ని మొదటిసారి చూడడం జరిగింది. నా సొంత ఇంటికో శుభసందర్భంలో వచ్చి నా కుటుంబాన్ని ఆయన చూడడం జరిగింది. ఆ సందర్భంలో కరుణాకర్ తన వర్ణచిత్రం అందించి, 'మీ సొంత ఇంట్లో అలంకరించండి' అన్నారు.

ఆ చిత్రమే ఈ సంచిక ముఖచిత్రం!



ఆయన మాట్లాడే తీరు ఆయనలాగే సాదాసీదాగా, క్లుప్తంగా ఉండేది. 'టు ది పాయింట్' అంటారే – ఆదీ ఆయన తరహా!

కరుణాకర్ కథారచయిత కూడా అని అతికొద్దిమందికి మాత్రమే తెలుసు. ఓ డజనుకుపైగా ఉంటాయి ఆయన రాసిన కథలు. ఆయన శ్రీమతిగారి అనుమతితో 'కరుణాకర్ కథలు' పుస్తకరూపంలో తేవాలన్నది ఆకాంక్ష!

ఏ పత్రిక సంపాదకుడినీ ఆయన ఏనాడూ ఇబ్బంది పెట్ట లేదు – తను ఇబ్బంది పడ్డా కూడా! అదీ తన వృత్తి పట్ల ఆయన కుండిన నిబద్ధత!

సాధారణంగా ఆయనకి రెండు మూడు నెలలు సమయం ఇచ్చి తనకు ఎప్పుడు వెసులుబాటు చిక్కితే అప్పుడు బొమ్మలు వేసిపెట్టమంటుండేవాడిని. అలా కాకుండా ఒకటి రెండు రోజుల్లో కావాలని అడిగిన సందర్భాలు – ఈ ఇరవై రెండేళ్లలో – రెండుమూడు కన్న మించవు. కానీ, గత సంవత్సరం వంగూరి వారి '116 కథల సంపుటి' కోసం 11 రోజుల్లో 50కి పైగా కథాచిత్రాలు వేసి ఇచ్చారు. అందుకు ఆయనెంత ఇబ్బంది పడ్డారో నాకు తెలుసు! అదే అంటే, 'పుస్తకంలో అన్నీ నా బొమ్మలే ఉండాలన్న కోరికతో మీరడగడం – నేను చేయడం జరిగింది... అంతే! పైగా మీరందించే పారితోషికం నా అంచనాల కెప్పుడూ తగ్గదు కదా...' అన్న సౌజన్యమూర్తి కరుణాకర్!

వచ్చే నెల 'రచన'కు దీపావళి ముఖచిత్రం ఆయనే చిత్రించాల్సి ఉండింది. కానీ....

# నేను తప్పు చేసానా?

ఆ రోజు మధ్యాహ్నం ఆ విధంగా ఎందుకు జరిగిందో, అసలు తను అంత ఇదిగా ఎందుకు ప్రవర్తించాల్సి వచ్చిందో ఇప్పుడు ఎంత ఆలోచించినా అంతు చిక్కడం లేదు.




అసలు అది తన తప్పా? లేక ఆ కుర్రాడి చొరవా? ఛీ – అది తలచుకుంటేనే వంటి మీద జలగలు పాకినట్లు, ఈ శరీరంతో ఇక బ్రతకకూడదన్నట్లు ప్రతిక్షణం అనిపిస్తుంది.

కాని బాబు!... బాబు ఒంటరివాడైపోతాడు...

కనీసం మూడేళ్ళునా లేవు వాడికి.



వండి" అని చేతికిచ్చాడు.

కుర్రాడు చూడ్డానికి బాగుంటాడు.

ఈ మధ్యనే బి.కాం. పాసయ్యాడు.

ఉద్యోగ ప్రయత్నంలో వున్నాడు.

వారం వారం వాళ్ళింటికి రెండు తెలుగు వారపత్రికలు వస్తూంటాయి. రెండు మూడు రోజుల తరువాత వాళ్ళింటికి వెళ్ళి చదువుకోవటానికి తెచ్చుకుంటాను.

వెళ్ళినప్పుడల్లా సరదాగా మాట్లాడతాడు.

సీరియల్స్ చదవాలన్న ఆతృత వున్నా రెండ్రోజులు పని వత్తిడి వల్ల వాళ్ళింటికి వెళ్ళలేక పోయాను.

అదేంటో పత్రికల్లో సీరియల్స్ చదవటం అంటే ఒక లాంటి థ్రిల్‌గా వుంటుంది.

మావారు ఉదయాన్నే ఎనిమిది గంటలకు ఆఫీసుకు వెళ్ళిపోతారు. నా పన్లు పది గంటలకల్లా అయిపోతాయి.

ఇక బోర్‌గా ఒంటరిగా వున్నట్లుం టుంది.

బాబిగాడు నిద్రపోయాక పుస్తకం చేతిలోకి తీసుకొంటాను.

వేణు నా చేతికిచ్చిన పుస్తకాలు తీసు కొని థాంక్స్ చెప్పాను.

ఆ వెంటనే మంచం మీద వాలి సీరియల్స్ చదవటంలో నిమగ్నమై పోయాను.

వేణు నా ఎదురుగానే కుర్చీలో



కూర్చొని అక్కడ టేబిల్ మీద వున్న కొన్ని నవలా పుస్తకాలు తిరగేస్తు న్నాడు.

అవి ఇంతకు ముందు మా శ్రీవారి చేత తెప్పించుకుని చదివేసినవి.

ఎండాకాలం.

అప్పుడే సూర్యుడు నడినెత్తి మీదకి వచ్చాడు.

అసలే కరెంటు కోత. తిరుగుతున్న ఫ్యాను కాస్తా ఆగిపో యింది.

ఉక్కబోతగా అనిపించింది.

గుండె మీద వున్న పైటని కాస్త పక్కకి తొలగించాను చల్లగాలి కోసం.

నా దృష్టి మాత్రం ఆ సీరియల్ కథాగమనంలో పయ నిస్తూనే ఉంది.

రచయిత నాయకీ నాయకుల శృంగార చేష్టలను ఎంతో సుతిమెత్తగా రంగరించి రాస్తు న్నాడు.

ఓ పావుగంత తరువాత వేణు పిలిచాడు.

"ఆంటీ! ఈ నవల చదువుతుంటే ఆపబుద్ధి కావటం లేదు. ఒకేపేమో ఉక్కబోస్తోంది. నాకు షర్టు విప్పేయాలని వుంది" అన్నాడు.

నేను జవాబుగా నవ్వి తిరిగి చదువుకోవటంలో నిమ గ్నమై పోయాను.

వేణు ఎప్పుడు వచ్చాడో నా ప్రక్కన కూర్చొని వున్నాడు.

ఒంటి మీద షర్టు లేదు.

ఇరవై రెండేళ్ళున్న వేణు నేను చదువుతున్న నవల్లో హీరోలా కనిపించాడు ఓ క్షణం.

"ఏంటి వేణు ఇక్కడకెందుకొచ్చావు?" అంటూ కొంచెం ప్రక్కకి జరిగాను.

అతని కళ్ళు రెండూ నా బ్లౌజ్ వైపు చూస్తున్నాయి.

అతనికి నిజంగా చెమట పట్టిందో లేక అతనిలో చెల రేగుతున్న 'ఆ' కోరికో తెలీదు.

చదువుతున్న పుస్తకాన్ని నా గుండెల మీద పెట్టి, "వేణూ ఇక ఇంటికి వెళ్ళు" అన్నాను, అతని ఫీలింగ్స్‌ని గమనించీ గమనించనట్లుగా.

అతనేమనుకున్నాడో ఏమో, ఓ క్షణం తటపటాయించి నా ప్రక్క నుండి లేచిపోయాడు.

వెళ్ళి టేబుల్ మీద తల ఆన్చి కళ్ళు మూసుకొన్నాడు.

నేను మంచం మీద నుంచి లేచి వెనుకగా వెళ్ళి అతని వీపు మీద మెల్లగా చేయి ఆన్చి – "ఏమయింది వేణు" అన్నాను.

**అంతే!**

గభాలున నా వైపుకి తిరిగి నన్ను గట్టిగా వాటేసు కున్నాడు.

అతని కెదురుగా పడి వుంది ఓ శృంగార నవల.

నేను ఒక్క క్షణం ఏ లోకంలోకి వెళ్ళిపోయానో తెలీదు.

అతని చేతులు నా శరీరం ప్రతి భాగాన్ని తాకుతున్నాయి.

అతని పెదాలు నా పెదాలు తాకుతున్న సమయంలో…

**బాబు కెవ్వున కేక పెట్టాడు.**

అంతే! నేను ఇహలోకంలోకి వచ్చి పడ్డాను.

మరుక్షణం అతని కౌగిలి నుండి బలవంతంగా బయట పడ్డాను.

నేను వెంటనే బాబును నా వడిలోకి తీసుకొని చూసాను.

వాడి బుగ్గ మీద ఎర్రటి గండుచీమ.

చీమను తీసేసి పాల కోసం నా పైటను వాడి మొహం చుట్టూ కప్పాను.

తరువాత వెనక్కి చూస్తే వేణు అక్కడ లేడు.

అదిగో ఈ వారం రోజులుగా జరిగిన తప్పుకు బాధ పడుతూ మా శ్రీవారికి దూరంగా వుంటూ వచ్చాను.

వేణు కూడా వారం రోజులుగా నా కంటికి కనిపించ లేదు.

కాలింగ్ బెల్ మోగటంతో తలుపు తెరిచాను.

ఎదురుగా వేణు తల దించుకొని వున్నాడు.

అతన్ని చూస్తూనే నాలో ఓ విధమైన ఏహ్యాభావన చోటు చేసుకొంది.

అతని చేతిలో వున్న ఓ కవరు తీసి నా కిచ్చాడు.

దానికి నలువైపులా పుసుపు అంటించి వుంది.

కవరు తీసుకొని తలుపు వేయబోతుంటే, "ఆంటీ! నన్ను క్షమించండి… ఈ నెల పదహారో తేదీన నా పెళ్ళి… మీరూ, అంకుల్ తప్పకుండా రావాలి" అంటూ వెనుతిరిగాడు.

అప్పుడు నా మనస్సు ఎంతో తేలిక పడింది.

మరుసటి రోజు వేణు తల్లిదండ్రులొచ్చి, పెళ్ళి కార్డులిచ్చే సారు, మావారు వుండగా.

ఆ రోజు రాత్రి మా శ్రీవారిని తేలికపడిన గుండెతో దగ్గరికి తీసుకున్నాను.

✪

*('రచన' : జూలై, 1997)*

# కిరణ్ ప్రభ

అముద్రిత (2006) కవితా సంపుటి

## చిటారు కొమ్మ చిరునామా

(కవితా సంపుటి)

సౌజన్యంతో



# మావూరంటే నాకిష్టం

**తు**మ్మచెట్టు కొమ్మల్లోంచి నిండుగా ఉదయించే
లేత భానుడంటే నాకిష్టం...
ఏటి ఇసుక పాయల్లో వెలుగు పూలు విరజిమ్మే
సంధ్యాకాంతులు నాకిష్టం...
ఊరంతా నిదరోయాక, కొబ్బరాకుల్లోంచి జారే
వెన్నెల తునకలంటే నాకిష్టం...
మండువేసవి తరువాత, తొలకరి చినుకులకి పైకొచ్చే
మట్టి వాసనంటే నాకిష్టం....
ఇవన్నీ నాకందించే మావూరంటే
నాకు మరీ మరీ ఇష్టం...!!

*(రచనా కాలం : సెప్టెంబర్ 1998)*

అన్వర్

రేఖాచిత్రం

**అ**దో అందమైన ఉద్యానవనం.



లెటర్ రాస్తానుగా... మరీ బెంగపెట్టుకోకు రాజా" – అతని తల నిమురుతూ అంది సుజాత.

"ఓకె! మరి ఈ నెల రోజుల వియోగానికి బదులుగా నీవు నాకేమిస్తావు?" – ఆమె తలపై చేయివేసి ఆమె ముఖాన్ని తన పెదాలకు దగ్గరగా లాక్కొని అడిగాడు రాజ శేఖర్.

"అబ్బ ఆశ" అంటూ తలను పక్కకు తిప్పేసుకుంది సుజాత.

"ఏయ్ సుజీ, ఓ ముద్దుకే ఇంత హద్దులు పెడితే ఎట్లా?"

"మరి?"

"నీవు నాకు వేస్తున్న శిక్షకి ఆ మాత్రం త్యాగం చేయ లేవా?"

"అన్ని త్యాగాలు మన పెళ్లయిన తరువాతే అబ్బాయి గారూ! అంతవరకు తమకి ఈ శిక్ష తప్పదు"

"యూ సిల్లీ" అంటూ బలవంతంగా ఆమె పెదవులపై పెదవులు ఆన్చాడు అతను.

"ఇట్స్ మోర్ ఎనఫ్. ఇక వెళదామా" – లేవబోయింది సుజాత.

"అప్పుడే..."

"అవును! నీకు అప్పుడేగానే ఉంటుంది. చూడు ఎంత చీకటయిందో" అంటూ బలవంతంగా అతని బాహుబంధాల్ని విడిపించుకొని లేచింది.

శేఖర్ ఆమెను అనుసరించక తప్పలేదు.

✪ ✪ ✪

సుజాత ఊరు వెళ్లిన మరుసటిరోజు నుండి ఆమె ఉత్తరం కోసం ఎదురు చూస్తున్నాడు రాజశేఖర్.

వారం రోజుల తరువాత ఓ ఉత్తరం వచ్చింది.

*డియర్ రాజశేఖర్,*

*నేనింతకుముందు మీకు పరిచయం లేను. అయినా మీ పేరు, అడ్రస్ ఎలాగో తెలుసుకున్నాను.*

*ఈ ఉత్తరం ద్వారా మీతో పరిచయం పొందాలనుకుంటున్నాను. మిమ్మల్ని రోజూ పంజాగుట్ట బస్‌స్టాండ్‌లో చూస్తూ ఉంటాను. ఎందుకో మిమ్మల్ని రోజూ చూడాలని పిస్తూ ఉంటుంది. మీ పర్సనాలిటీ, మీ అందం, మీ కలర్ నన్నెంతగానో ఆకట్టుకున్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే సినిమా హీరోలు సైతం మీ ముందు దిగదుడుపే!*

*అన్నట్టు నా గురించి చెప్పలేదు కదూ! నేను బి.ఏ. సెకండియర్ ఈ సిటీలోనే ఓ కాలేజీలో చదువుతున్నాను. నేను అంత అందగత్తెను కాకపోయినా నా ఫ్రెండ్స్ నన్ను బ్యూటీ అని అంటుంటారులెండి. మీరు నన్ను కలిసిన తరువాత నేనెలా ఉంటానో మీరే చెప్పాలి.*

*అద్సరే నన్ను మీరు ఎలా గుర్తుపడతారు? అందుకే రేపు – అంటే సోమవారం ఉదయం పది గంటలకు మీరు వచ్చే టైంకి నేను పంజాగుట్ట బస్‌స్టాండ్‌లో వుంటాను. తెల్లటి ఓణీ, ఎర్ర లంగా, జాకెట్టు వేసుకొని ఉంటాను. మీరు సోమవారం తప్పకుండా వస్తారు కదూ!*

*మీ కోసం ఎదురుచూస్తూ వుంటాను. మరి వుంటాను.*

*మీ స్నేహం కోరే*

*.....*

ఉత్తరం చదివి తబ్బుబ్బయ్యాడు రాజశేఖర్.

సుజాత దగ్గరనుండి వస్తుందనుకున్న ఉత్తరం బదులు మరో అమ్మాయి నుండి ఉత్తరం రావటం రాజశేఖరానికి నిరాశ కలిగించకపోగా ఎంతో ఆనందాన్ని కలిగించింది.

ఆ ఉత్తరాన్నే మరో రెండు, మూడుసార్లు చదువుకున్నాడు కూడా!

సుజాత లేని ఈ నెల రోజులు ఎలా గడపాలా అనుకుం

కరుణాకర్

టున్న సమయంలో ఈ అవకాశం దొరికింది. ఈ అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లోను వదులుకోకూడదనుకున్నాడు రాజశేఖర్.

ఆ ఊహాసుందరిని తలచుకుంటూ ఎలాగో ఆ రోజు గడిపేశాడు.

సోమవారం రోజు టిప్‌టాప్‌గా డ్రెస్ చేసుకొని పది గంటలకల్లా బస్ స్టాండ్‌లో కాపు కాశాడు రాజశేఖర్.

అరగంట, గంట, రెండు గంటలు ఎదురు చూశాడు.

ఊహుఁ... లాభం లేకపోయింది. ఎర్ర లంగా, తెల్లఓణీ అమ్మాయి అక్కడికి రానేలేదు. తనను చీట్ చేయటానికే ఎవరో అలా ఉత్తరం వ్రాసి వుంటారని అనుకున్నాడు.

గత రోజంతా తన నిద్రని పాడుచేసిన, ఆ ఉత్తరం వ్రాసినవాడ్ని పదే పదే తిట్టుకుంటూ ఇంటిముఖం పట్టాడు పాపం రాజశేఖరం.

మరో నాలుగు రోజుల తరువాత మళ్లీ ఉత్తరం వచ్చింది.

గబగబ ఉత్తరం తీసి చదివాడు.

*డియర్ రాజశేఖర్,*

*నేను ఉత్తరంలో రాసినట్లుగానే మీరు బస్‌స్టాండ్‌కి వచ్చారు. నేను వస్తానేమో అని రెండు గంటలకు పైగా నా కోసం ఎదురు చూశారు కదూ! అదంతా బస్‌స్టాండ్‌కి ఎదురుగా వున్న డాబా మీద నుండి నేను గమనిస్తూనే వున్నాను లెండి.*

*అయామ్ రియల్లీ సారీ!*

మీరే నన్ను చూడలేకపోయారు. మరి వుంటాను.

మీ స్నేహాన్ని కోరుతూ

శీర్షిక

'ఛట్!' – తన తెలివితక్కువతనానికి నిందించుకున్నాడు.

బస్‌స్టాండ్‌లో ఆ ప్రక్క, ఈ ప్రక్క చూడడమేగాని ఎదురు గుండా తలెత్తి ఒక్కసారన్నా చూడాలని తను ఎందుకు అనుకోలేదు?

అయినా బస్‌స్టాండ్‌కి వస్తానన్న ఆ అమ్మాయి ఎదురు గుండా డాబా మీద నుండి చూడటమేంటి?

ఏది ఏమైనా రేపు తాడో, పేడో తేల్చుకోవాలన్న నిర్ణయానికొచ్చి ఆ రోజు ఎలాగో గడిపేశాడు.

ఈ పది రోజులలో ఒక్కసారి కూడా సుజాత గుర్తుకు రాలేదు. అంతా ఆ ఊహాసుందరి గురించే ఆలోచించాడు రాజ శేఖరుడు.

మరుసటి రోజు పది గంటలకల్లా బస్‌స్టాండ్‌కి చేరుకున్నాడు.

ఎదురుగుండా డాబా. డాబాపైకి చూశాడు.

ఎవరూ కనిపించలేదు. అక్కడ కిటికీవైపున ఎవరో తెల్ల చీరలో అటు, ఇటు కదులుతున్నట్లు కనిపించింది.

ఎక్కడో అతని మదిలో చిరు ఆశ మెదిలింది.

మెల్లగా రోడ్ క్రాస్ చేసి ఆ డాబా వైపుకు నడిచాడు.

అది రెండంతస్తుల మేడ.

అక్కడి వాతావరణం చూస్తే రెండు, మూడు కుటుంబాలు కలిసి వుంటున్నట్లు అనిపించింది.

మెట్ల దగ్గర ఆగి అటు, ఇటు చూశాడు.

ఆడవాళ్లు ఎవరి పనుల్లో వాళ్లు వున్నట్లున్నారు.

చిన్నపిల్లలు నలుగురైదు గురు మెట్లమీద అటు ఇటూ పరిగెడుతున్నారు.

అందులో ఒక కుర్రాడు పరిగెట్టుకుంటూ వచ్చి, "ఎవరు కావాలి అంకుల్?" అని అడిగాడు రాజశేఖరాన్ని.

ఓసారి తటపటాయించాడు ఏం చెప్పాలో తెలియక. మళ్లీ తనను తాను సర్దుకొని, "బాబూ! ఇక్కడ కాలేజీలో బి.ఏ. చదువుతున్న అమ్మాయి వుండాలి. ఏ ఇల్లు?" అడిగాడు.

"ఓ అక్కయ్యా! అదిగో ఆ మెట్లకు కుడివైపున వున్న ఇల్లే" – వేలితో చూపిస్తూ అక్కడి నుండి పారిపోయాడు ఆ కుర్రాడు.

కరక్టే! ఆ గది రోడ్డు వైపుగా వుంది.

మెల్లగా మెట్లు ఎక్కి గది ద్వారం దగ్గర నిలబడ్డాడు.

మెల్లగా లోనికి తొంగి చూశాడు.

ఓ ముసలామె తెల్లచీర కట్టుకొని వుంది.

రాజశేఖరాన్ని చూసి, "ఎవరు కావాలి బాబూ" అంటూ అక్కడికి వచ్చింది.

"శీర్షికగారు వున్నారాండి" అడిగాడు.

"ఏ శీర్షిక బాబు?" – కళ్లద్దాలు సర్దుతూ అడిగింది ముసలావిడ.

"అదేనండి. బి.ఏ. సెకండియర్ చదువుతున్న అమ్మాయి గారు"

"ఆ అమ్మాయా!?"

"అవునండీ"

"ఆ పేరుగల అమ్మాయి ఇక్కడ ఎవరూ లేరు నాయనా! అయినా వుండు మా అమ్మాయిని పిలుస్తాను. దానికేమన్నా తెలుసునేమో..." అంటూ లోనికి కేకేసింది.

"ఎవరు బామ్మా" అంటూ లోపలినుండి ఓ అమ్మాయి వచ్చి ముసలామె వెనుకగా నిలుచుంది.

ఆ అమ్మాయిని చూసిన వెంటనే రాజశేఖర్ కళ్లు బైర్లు కమ్మటం మొదలెట్టాయి.

ఎత్తుపళ్లు, కొత్తిమీరంత సైజులో రెండు పిలకలు, ముక్కు మీద భూతద్దాల్లాంటి కళ్లద్దాలు.

ఓ క్షణం తరవాత తేరుకొని అడిగాడు.

"శీర్షిక వుండేది ఇక్కడేనా?" అని

"నాకు తెలిసినంత వరకు ఆ పేరుగల అమ్మాయి ఇక్కడ లేదండీ. అడ్రసు ఏమిచ్చారండీ" అంటూ మరికాస్త అతని దగ్గరగా వచ్చింది.

ఇంకొంచెంసేపు అక్కడే వుంటే ఆ అమ్మాయి మీదపడి పళ్లతో తనని ముద్దుపెట్టుకుంటుందన్న భయంతో, "సారీ మీకు శ్రమ ఇచ్చాను" అంటూ వడివడిగా మెట్లు దిగి ఇంటి ముఖం పట్టాడు రాజశేఖరుడు.

మరో వారం రోజులకి మళ్లీ అదే హేండ్ రైటింగ్‌తో

ఉత్తరం వచ్చింది.

*డియర్ రాజశేఖర్,*

*మీరు మొన్న మా యింటిదాకావచ్చి, పక్కింట్లో అడిగి వెళ్ళిపోయారని తెలిసింది. నేను అందుకు చాలా బాధ పడ్డాను.*

*ఒక పని చెయ్యండి. వచ్చే బుధవారం సరిగ్గా సాయంత్రం, ఆరు గంటలకు మా యింటికి రండి. ఆ రోజు మా యింట్లో ఎవరూ వుండరు.*

*మీరు తప్పకుండా వస్తారు కదూ!*

*మీ రాక కోసం వేయికళ్లతో ఎదురుచూస్తూ వుంటాను.*

*మీ*

*శీర్షిక*

'ఛట్' – మళ్లీ తలకొట్టుకున్నాడు రాజశేఖర్.

తను ఆమె చెప్పినట్లే డాబా ఇంటికి వెళ్లాడు.

మెట్లు ఎక్కి రోడ్డువైపున్న గదివైపు చూశాడు కాని ఆ ప్రక్క గదివైపు తనెందుకు చూడలేదా అని తెగ బాధపడి పోయాడు.

వచ్చే బుధవారం కోసం మరో నాలుగు రోజులు కాలెండరు వైపు నాలుగు వందల సార్లు చూశాడు.

ఆ బుధవారం రానే వచ్చింది.

టాప్‌గేర్‌లో ఆ ఇంటి గది ముందు వచ్చి వాలాడు.

తలుపు దగ్గరగా వేసి వుంది.

మెల్లగా తలుపు మీద 'టక్ టక్'మని కొట్టాడు.

తలుపులు తెరుచుకున్నాయి.

ఎదురుగా పదిహేడేళ్ల అమ్మాయి. నల్లగా, పొడుగాటి ముక్కుతో ముందుకొచ్చి అడిగింది – "ఎవరు కావాలండీ?" అని.

ఆ అమ్మాయి ఆకారం చూసి మూర్ఛపోబోయాడు.

మళ్లీ ఆ అమ్మాయి రెట్టించింది – "ఎవరు కావాలండీ?" అని.

"శీర్షికగారు మీరేనా?"

"కాదు పిలుస్తాను వుండండి" అంటూ తలుపులు దగ్గరగా వేసి లోనికి వెళ్లిపోయింది.

'హమ్మయ్య రక్షించావు దేవుడా! మొత్తం మీద ఆ అమ్మాయి వుందన్నమాట'

ఈసారి తలుపులు బారుగా తెరుచుకున్నాయి.

ఎదురుగా సుజాత.

ఒక్కసారిగా అదిరిపడ్డాడు.

"సు...సు...సుజాత. నువ్వు... ఇక్కడ!"

"ఎస్... నేనే... సుజాతని! ఏం శీర్షిక కాకుండా నేనొచ్చానని భయపడుతున్నావా?"

ఆమె కళ్లు చింతనిప్పుల్లా వున్నాయి.

"కాదు... లేదు... అవును... అవును... నీవు మీ మామయ్యవాళ్ల ఊరు వెళతానని అన్నావూ..."

"వెళితే మరో అమ్మాయితో నాటకాలాడుదామనుకున్నావా?"

"మరి ఆ ఉత్తరం..." – నీళ్లు నమిలాడు.

"ఆ ఉత్తరం" – రెట్టించింది ఆమె.

"లేదు ఆ ఉత్తరాలు నువ్వే రాశావా?"

"అవును నేనే రాశాను... నీ బండారాన్ని బయట పెట్టాలని"

"ఇదిగో ఈమె ఎవరో తెలుసా?" – ప్రక్కనే నిల్చున్న ఆ నల్లమ్మాయిని చూపించి అంది.

"ఇది నా స్నేహితురాలు. నా క్లాస్‌మేట్ గీత. నీ విషయం చెబితే నీ వ్యవహారమంతా బయటపెట్టింది – నీవు గతంలో రాధ అనే అమ్మాయిని మోసం చేసి వదిలేశావని. ఈమె ఫాదరెవరో తెలుసా? తెలీకపోతే ఇప్పుడు తెలుసుకో. క్రైంబ్రాంచ్‌లో నిఘా అధికారి. ఇకముందు ఇలాగ అమ్మాయిల జీవితాలతో ఆడుకోవటానికి ప్రయత్నిస్తే కటకటాలే నీకు శరణ్యమని గుర్తుంచుకో" – గట్టిగా అరుస్తున్నట్టు చెప్పింది.

ఇక రాజశేఖరం అక్కడ ఓ క్షణం కూడా నిల్చోడానికి ఓపిక లేకపోయింది. కర్చీఫ్‌తో ముఖం తుడుచుకుంటూ చప్పున అక్కడి నుండి పెద్ద అంగలతో నడిచిపోయాడు.

✪ ✪ ✪

"థాంక్స్ గీతా! నా జీవితంలో తప్పటడుగు వేయకుండా నన్ను సమయానికి ఆదుకున్నావు. నేను బ్రతికున్నంత కాలం నీ స్నేహాన్ని మరచిపోలేను. ఇక వుంటాను' – కళ్లు అశ్రువులతో నిండగా అక్కడి నుండి కదలబోయింది సుజాత.

"అయితే ఇక మీ మామయ్య కొడుకు గోవర్ధన్నే పెళ్లి చేసుకుంటావన్న మాట" – నవ్వుతూ అంది ఆ నల్లమ్మాయి.

"అవును గీతా! శుభలేఖతో త్వరలోనే నిన్ను కలుస్తాను. వుంటాను"

గీత దగ్గర శలవు తీసుకొంది సుజాత.

✪

*(స్వాతి సపరివారపత్రిక : 18–5–90)*




'రచన' ప్రారంభ (దీపావళి : 1991) సంచికలో తొలి కథాచిత్రం

త్వరలో ప్రారంభం

వసుంధర నవల

# చిలకా ఎగిరిపో!

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020






'రచన'కు కరుణాకర్ చిత్రించిన మొదటి ముఖచిత్రం